అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 08 ఆగస్టు 2026 పేజీలు : 04

పాఠశాలల్లో బెంచీలు లేక... కింద కూర్చుంటున్న విద్యార్థులు...!

- చాలా పాఠశాలల్లో ఇదే పరిస్థితి - ఎక్కువ ఉన్నచోట సర్దుబాటు చేయడానికి వివరాలు సేకరణ

- జిల్లాకు 22727 బెంచీలు అవసరం - బెంచీలు తక్కువ ఉన్న పాఠశాలలకు నేటికీ సరఫరా చేయని వైనం

- కింద కూర్చోవడం తో మనోవేదనకు గురవుతున్న విద్యార్థులు - తెలిసినా పట్టించుకోని విద్యాశాఖ, సమగ్రశిక్ష ఉన్నతాధికారులు

రుద్రంపేట జడ్పీహెచ్ఎస్ లో బెంచీలు లేక కింద కూర్చున్న విద్యార్థులు , పాపంపేట మోడల్ ప్రైమరీ స్కూల్లో కింద కూర్చున్న విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

ఏకరూప దుస్తులు (యూనిఫామ్) తో ఒక్కటే అన్న భావన కలిగించినప్పటికీ తరగతి గదుల్లో సరిపడే బెంచీలు లేక పోవడంతో కొంత మంది పిల్లలు నేలపై కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది విద్యార్థుల మధ్య అసమానత తలపిస్తోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అనంతపురం జిల్లాలో 1752 పాఠశాలల్లో 1,67,434 మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగానే ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కూడా పెరిగింది. అయితే సంబంధిత ఉన్నతాధికారులు విద్యార్థులకు సరిపడే మౌలిక వసతులు కల్పించలేకపోతున్నారు. ఉదాహరణకు.... జిల్లా కేంద్రంలో రుద్రంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదు తరగతి గదుల్లో బెంచీలు లేకపోవడంతో విద్యార్థులు కింద కూర్చొని చదువుకుంటున్నారు. అలాగే జిల్లా కేంద్రంలోనే కళ్యాణదుర్గం రోడ్డు లో పాపంపేట ఆదర్శ ప్రాథమిక పాఠశాల లో కొందరు విద్యార్థులు బెంచీలు లేక కింద కూర్చుంటున్నారు. ఏకరూప దుస్తులు (యూనిఫామ్) ద్వారా విద్యార్థులు అంతా సమానమేనని తెలుస్తుంది. కానీ చాలామంది విద్యార్థులు బెంచీల మీద కూర్చొని చదువుకుంటున్నారు. కొందరు విద్యార్థులు మాత్రం నేల మీద కూర్చుని చదువుకుంటున్నారు. బెంచీల మీద కూర్చున్న వారికి, కింద కూర్చున్న మాకు ఏమిటి తేడా అని విద్యార్థులు మనోవేదనకు గురవుతున్నారు. ఈ పరిస్థితి జిల్లాలోని చాలా పాఠశాలల్లో ఉంది.

జిల్లాకు 22727 బెంచీలు అవసరం:

జిల్లాలోని ఆయ పాఠశాలల్లో బెంచీలు తక్కువ ఉన్న విషయాన్ని సమగ్ర శిక్ష జిల్లా అధికారుల దృష్టికి హెచ్ఎంలు తీసుకువెళ్లారు. అప్పుడు జిల్లావ్యాప్తంగా ఆ పాఠశాలలో బెంచీలు తక్కువ ఉన్నాయి, ఏ పాఠశాలలో బెంచీలు ఎక్కువ ఉన్నాయన్న వివరాలను సేకరించారు. జిల్లాలో 2380 బెంచీలు మిగిలి ఉన్నాయి. కానీ 24549 బెంచీలు కావాలి. మిగిలి ఉన్న బెంచీలలో 1556 బెంచీలు ఇతర పాఠశాలలకు సర్దుబాటు చేశారు. ఇంకా అందులో 814 బెంచిలు మిగిలి ఉన్నాయి. మొత్తానికి 22727 బెంచీలు అవసరం ఉంది. ఇవే వివరాలను రాష్ట్ర ఇన్ఫ్రా కమిషనర్ కు పంపించారు. కానీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదు. అంతేకాకుండా ప్రస్తుతం మిగిలి ఉన్న 814 బెంచీలను అవసరం ఉన్న పాఠశాలలకు తరలించడానికి రవాణా ఖర్చులు ఎవరు ఇస్తారో అన్నది అధికారులు స్పష్టత

మిగతా 3 లో....

ధర్మవరం పట్టుచీరకు ప్రపంచ బ్రాండ్ గుర్తింపు తీసుకొస్తాం

- నేతన్నల సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం

- 72 వేల మంది నేతన్నలకు రూ.179 కోట్లతో నేతన్న సేవ

- చేనేత డిజైనర్లకు మంత్రి చేతుల మీదుగా ఘన సత్కారం

- 109 చేనేత సహకార సంఘాలకు రూ.79 కోట్ల క్యాష్ క్రెడిట్

- రూ.40 కోట్లతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ - 11 వేల మందికి ఉపాధి

- 12వ జాతీయ చేనేత దినోత్సవంలో మంత్రి సత్యకుమార్ యాదవ్

కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

హ్యాండ్లూమ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖినేతన్న సేవలోఖి కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, జనసేన ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. ధర్మవరం పట్టుచీర ప్రపంచాన్ని ఆకట్టుకునే కళాఖండమని, పొందూరు, ఉప్పాడ, వెంకటగిరి, మంగళగిరి,

కార్యక్రమంలో మాట్లాడుతున్న జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి , కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

ధర్మవరంటౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

ధర్మవరం పట్టుచీరకు ప్రపంచస్థాయి బ్రాండ్ గుర్తింపు తీసుకురావడంతో పాటు చేనేత కార్మికుల సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డితో కలిసి చేనేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ... చేనేత అనేది కేవలం ఒక వృత్తి కాదని, భారతీయ సంస్క్ృతి, సంప్రదాయం, వారసత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని కలంకారి వంటి చేనేత ఉత్పత్తులతో పాటు ధర్మవరం పట్టుచీరకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. చేనేత రంగ అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందని పేర్కొంటూ చేతిమగ్గాలు, పవర్‌లూమ్‌లకు రూ.150 కోట్లతో ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని మిగతా 3 లో....

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి

- లక్షా 51వేల కోట్లతో పుట్టపర్తి నియోజవర్గం లో భారీ పరిశ్రమలు

- రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

రైతన్న మీకోసం , ఎల్నీనో ప్రభావం పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా అవగాహన పోస్టర్లను అందిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

బుక్కపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, ప్రతి హామీని అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్నామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం గూనిపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడుతూ, పుట్టపర్తి నియోజకవర్గానికి రూ.1 లక్షా 51 వేల కోట్ల పెట్టుబడులతో భారీ పరిశ్రమలు తీసుకొస్తున్నామని, వీటి ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కలుగనున్నాయని తెలిపారు. ఇప్పటికే 1 లక్ష కోట్లతో 5వతరం యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర రక్షణ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్,ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో పుట్టపర్తిలో 650 ఎకరాల్లో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. అదే విధంగా ఆమడ గూరు లో రిలయన్స్ సహకారంతో సుమారు రూ.51వేల 300 కోట్లతో 30 వేల ఎకరాల్లో 6వేల మెగా వాట్ల సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే ఈ ప్రాంత మిగతా 3 లో....

చేనేత కార్మికులకు అండగా కూటమి ప్రభుత్వం- ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం ఆగస్టు 7 ప్రభాతవార్త

ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మికులకు ఒక పండుగ రోజు. తరతరాలుగా చేనేత వృత్తిని కొనసాగిస్తూ.. కష్టాలు వచ్చినా, నష్టాలు ఎదురైనా తమ వృత్తిని వదులుకోకుండా ముందుకు సాగుతున్న నేతన్నలకు అండగా నిలిచే రోజు. అటువంటి చేనేత కార్మికులకు ఒక్కొక్కరికి రూ.25 వేల ఆర్థిక సహాయం అందిస్తున్న రోజు కావడం ఎంతో సంతోషంగా ఉంది" అని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాయదుర్గం పట్టణంలో చేనేత కార్మికుల ఇంటికి వెళ్లి ప్రభుత్వ సాయం గురించి వివరించారు. ఈ సందర్భంగా నేత కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగు దేశం పార్టీని స్థాపించినప్పటి నుంచి నేటి వరకు రాష్ట్రంలోని చేనేత కార్మికులు పార్టీకి అండగా నిలుస్తున్నారన్నారు. నేతన్నలతో తెలుగుదేశం పార్టీకి విడదీయరాని అనుబంధం ఉందన్నారు. రాజకీయంగా ఎన్నో సంక్షోభాలు వచ్చినా, ఎంతో మంది ఎన్నో రకాల మాయ మాటలు చెప్పినా... చేనేత వర్గం మాత్రం తెలుగుదేశం పార్టీకి ఒక బలమైన వర్గంగా కొనసాగుతూ వస్తోందన్నారు. చేనేత కార్మికులు తెలుగుదేశం పార్టీకి అందించిన ఆదరణ, అండదండలకు మేము ఎంత చేసినా తక్కువనని, వారి రుణం తీర్చుకోలేనిదన్నారు. చేనేత కార్మికుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ప్రత్యేకప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా 54 వేల మంది చేనేత కార్మికులకు ఒక్కొక్కరికి రూ.25 వేలచొప్పున ఆర్థికసహాయంఅందిస్తుండటం చాలా ఆనందంగా ఉందన్నారు. నేతన్న కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఈ సహాయం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తపరిచారు. ఆర్థిక చేయూత అందించడం ద్వారా కష్టకాలంలో ప్రభుత్వం తమకు అండగా ఉందనే భరోసా వారిలో కల్పించినట్లు అవుతోందన్నారు. ఇంతకు ముందు మగ్గం మీద పనిచేసే చేనేత కార్మికులకే పరిమితమైన ప్రయోజనాలను చేనేతకు అనుబంధంగా రాట్నం వడికేవారు, రంగులు అద్దే కార్మికులకు కూడా నేతన్న సేవలో పథకం వర్తింపజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారన్నారు. దీనివల్ల మరో సుమారు 10 వేల మందికి అదనంగా ప్రయోజనం కలిగే అవకాశం ఉందన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో చేనేత రంగానికి ప్రత్యేకంగా రూ.250 కోట్ల నిధులు కేటాయించామని, ఎక్కడ అవకాశం ఉన్నా చేనేత కార్మికులకు మరింత సహాయం అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ప్రతి చేనేత కార్మికుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విన్నవించారు. అర్హత ఉన్నప్పటికీ ఏ కారణం చేతనైనా జాబితాలో పేరు రాని చేనేత కార్మికులు ఎవరైనా ఉంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అలాంటి వారిని కూడా గుర్తించి లబ్ధిదారులుగా చేర్చేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. రాయదుర్గం అంటేనే చేనేతలకు పుట్టినిల్లనీ, ఒకప్పుడు పట్టణంలో వేలాది కుటుంబాలు మగ్గాలపైనే ఆధారపడి జీవించేవని గుర్తు చేశారు. కాలక్రమంలో గార్మెంట్స్ పరిశ్రమ అభివృద్ధి చెందడంతో చాలామంది తమ వృత్తిని మార్చుకుని కుట్టుమిషన్లు ఏర్పాటు చేసుకుని గార్మెంట్స్ రంగంలోకి వెళ్లారన్నారు. అయినప్పటికీ రాయదుర్గం మిగతా 3 లో....

నేతన్నలకు నగదు అందిస్తున్న ఎమ్మెల్యే

గ్రామీణ విద్యార్థుల ఉన్నత చదువులకు ప్రోత్సాహమే లక్ష్యం

- రూ.5 కోట్ల వ్యయంతో నియోజకవర్గంలో 7,300 సైకిళ్ల పంపిణీ - విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం - ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, విద్యార్థులకు సైకిళ్లను అందజేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు.

కళ్యాణదుర్గం, ఆగస్టు 7 ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు విద్యాభ్యాసంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, పాఠశాలలకు సులభంగా చేరుకునేలా ప్రోత్సాహం అందించడమే లక్ష్యంగా విద్యాచక్రం కార్యక్రమం ద్వారా సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు. కళ్యాణదుర్గం మండలం తూర్పు కోడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామీణ ప్రాంతాలకు చెందిన 9, 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి జీవితాంతం రుణపడి ఉంటాను. నేను రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని కావడంతో ప్రజల కష్టాలు నాకు బాగా తెలుసు. అందుకే విద్యార్థులు, రైతులు, సామాన్య ప్రజలకు తోడుగా నిలవడం నా బాధ్యతగా భావిస్తున్నాను" అని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎస్సార్సీ సంస్థ సహకారంతో రూ.5 కోట్ల వ్యయంతో 7,300 సైకిళ్లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సంస్థలోని వేలాది మంది సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలలకు నడుచుకుంటూ వెళ్తున్న దృశ్యాలు తనను కదిలించాయని, వారి ప్రయాణ కష్టాలను తగ్గించేందుకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని మిగతా 3 లో....

నకిలీ బంగారంతో కెనరా బ్యాంకుకు బురిడీ కొట్టించిన అప్రైజర్ సుందరి చారి అరెస్ట్...

రూ.30 లక్షల నగదు స్వాధీనం...

మడకశిర టౌన్ ఆగస్టు 7 ప్రభాతవార్త.

మడకశిర కెనరా బ్యాంకులో బంగారు మదింపు దారుడిగా పనిచేస్తూ ఏడు మంది ఖాతాదారులపై 12 ఖాతాలు తెరిచి బంగారు తాకట్టు పెట్టి నగదు కాజేసిన కేసును పోలీసులు చేదించారు. శుక్రవారం మడకశిర సర్కిల్ పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ, కె వీ, మహేష్, సిఐ రాజ్‌కుమార్‌తోకలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనంతపురంలోని కెనరా బ్యాంక్ రీజినల్ ఆఫీస్ నుంచి వచ్చిన రీఅప్రైజర్ల బృందం నిర్వహించిన ఆకస్మిక తనిఖీలో,మడకశిర కెనర బ్యాంకులో గోల్డ్ అప్రైజర్‌గా విధులు నిర్వహించిన సుందరేష్ చారి మొత్తం 7 మంది వ్యక్తుల పేర్లపై ఉన్న 12 గోల్డ్ లోన్ ఖాతాల్లో తాకట్టు పెట్టిన సుమారు 872.8 గ్రాముల బంగారు ఆభరణాలు నకిలీవని నిర్ధారించారు. దీంతో సుందరేష్ చారి బ్యాంకును మోసంచేసి సుమారు872.8 గ్రాముల నకిలీబంగారాన్ని తాకట్టు పెట్టి రూ.70,66,000 విలువైన గోల్డ్ లోన్లు మంజూరు చేయించినట్లు అధికారులు గుర్తించి బ్యాంకు అధికారులు మడకశిర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, మడకశిర పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసును సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ సవాలుగా తీసుకుని, ఇన్చార్జ్ డి.ఎస్.పి సత్యనారాయణ పర్యవేక్షణలో మడకశిర సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్ దర్యాప్తు చేసి, కెనరా బ్యాంక్ మడకశిర బ్రాంచ్‌లో గోల్డ్ అప్రైజర్‌గా విధులు నిర్వహించిన సుందరేష్ చారిను అరెస్ట్‌చేసి 30 లక్షల స్వాధీనం చేసుకున్నారు. సుందరి చారి చెడువ్యాసనాలకు బానిసై, తనకువచ్చేజీతం సరిపోక, తన అధికారిక హోదాను దుర్వినియోగం చేసి, కెనర బ్యాంకుకు వచ్చే ఖాతాదారులతో పరిచయాలు పెంచుకుని, వారికి మాయ మాటలుచెప్పి,వారి పేర్లపై నకిలీ బంగారు ఆభరణాలను కుదువ పెట్టించి, వాటిని అసలైన బంగారంగా ధృవీకరించి 7 మంది వ్యక్తుల పేర్లపై 12 గోల్డ్ లోన్ ఖాతాల ద్వార సుమారు 872.8 గ్రాముల నకిలీ బంగారు ఆభరణాలు కుదువపెట్టి, బ్యాంకునుండి 70,66,000/ రూపాయలు ఋణంగా పొంది, వాటితో బెంగళూరు నందు గుర్రపు పందేలు ఆడుతూ, జల్సాలుచేసేవాడని తేలిపారు. ప్రధాన నిందితుడు సుందరేష్ చారిని శుక్రవారం అరెస్ట్ చేసి,. అనంతరం నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరుపరుస్తామని తెలిపారు. ఈ కేసులో ఇతర నిందితుల పాత్రపై ఇంకా దర్యాప్తు కొనసాగుతోందని తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా పోలీసు శాఖ తరుపున ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, బంగారు రుణాలు తీసుకునే సమయంలో సంబంధిత బ్యాంకుల విధి విధానాలను తప్పనిసరిగా పాటించాలని సూచిస్తున్నాము. మోసపూరిత కార్యకలాపాలపై ఏవైనా అనుమానాలు తలెత్తితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా సంబంధిత బ్యాంకు అధికారులకు సమాచారం అందించాలని కోరుతున్నామని తెలిపారు. ఈ బ్యాంకు వారైనా కానీ బ్రాంచ్ అప్రైజర్ లను నియమించుకునేటప్పుడు వారి గురించి పూర్తిగా సమాచారం సేకరించిన తర్వాతనే వారిని బ్యాంకులోకి అప్రైజర్‌గా తీసుకోవాలి వారి పైన నిఘాఉంచాలని అలాగేఅప్రైజర్లు చెప్పినదే నమ్మకుండా బ్యాంకుసిబ్బందికూడా వాటిపైన అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సై, కృష్ణారెడ్డి. కానిస్టేబుల్ సుధాకర్, కానిస్టేబుల్‌లు వెంకట రామిరెడ్డి. పురుషోత్తం యాదవ్.హరి.సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అప్రైజర్ సుందర చారి అరెస్టు చూపుతున్న అడిషనల్ ఎస్పీ మహేష్

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టాలి

-ఒక నెల-ఒక గ్రామం-నాలుగు సందర్శనలు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

-ప్రత్యేక పీజీఆర్ఎస్ ద్వారా ప్రజా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నట్లు వెల్లడి

కూడేరు మండలం ఉదిరిపికొండలో నిర్వహించిన ఒక నెల-ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ , గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకొంటున్న కలెక్టర్ ఓ.ఆనంద్

ఉరవకొండ, ఆగస్టు 7 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం ఉదిరిపికొండ గ్రామంలో శుక్రవారం 'ఒక నెల-ఒక గ్రామం-నాలుగు సందర్శనలు' కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంతోపాటు ప్రతినెల ఒక నియోజకవర్గాన్ని ఎంపికచేసి అక్కడ వరుసగా నాలుగు వారాలపాటు ప్రత్యేక పీజీఆర్ఎస్‌ను నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లాలో ఒక్కరూ కూడా సమస్యలతో బాధపడకూడదన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అధికారులు ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యల గురించి మిగతా 3 లో....

తల్లిపాలు వారోత్సవాలు

సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడి కార్యకర్త సత్యవతి, మహిళా పోలీస్ హిమబిందు, నర్సులు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

బెలుగుప్ప ఆగస్టు 7 ప్రభాతవార్త

తల్లిపాల వారోత్సవాలు ఈరోజు కాలవపల్లి హెల్త్ వెల్నెస్ సెంటర్ నందు తల్లిపాల గురించి డాక్టర్ టి. ప్రియాంక మేడం మాట్లాడుతూ పుట్టిన అర్ధగంట లోపు ముర్రు పాలు బిడ్డకు చాలా శ్రేష్టం. తల్లిపాల వలన వ్యాధి నిరోధక శక్తి, ప్రోటీన్స్, విటమిన్స్ అధికంగా ఉంటాయి. మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి ఆరు నెలల తర్వాత బిడ్డకు అనుబంధ ఆహారము,పౌష్టికాహారం బిడ్డకు ఇవ్వడం. రెండు సంవత్సరములు లేదా అంతకంటే ఎక్కువ కాలం బిడ్డకు పాలు ఇవ్వడం, తల్లిపాలు బిడ్డకు ఉత్తమ ఆహారం. బిడ్డకు ఆరు నెలల తర్వాత బిడ్డకు మెత్తగా ఉడికించిన ఆహారము,రాగులు, సజ్జలు పప్పులు,గుడ్లు,పెరుగు పాల పదార్థాలు పండ్లు, ఆకుకూరలు కూరగాయలు ప్రతి బిడ్డకు ఇవ్వాలని డాక్టర్ ప్రియాంక మేడం తెలిపినారు. తల్లిపాల ప్రాముఖ్యత పై తల్లులకు, ప్రజలకు అవగాహన కల్పించడం, బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించటం. శిశువు చిన్నపిల్లల పోషణ గురించి సమాజంలో అవగాహన కల్పించడం వివిధ శాఖల సమన్వయంతో కార్యక్రమాలు చేపట్టడం. 9 నెలల నుండి 59 నెలల వరకు పిల్లలకు విటమిన్ ఏ అవగాహన కల్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కే వెంకటరమణ, హెల్త్ ప్రొవైడర్ , సుభాన్, హెల్త్ అసిస్టెంట్ అజయ్ కుమార్, ఏఎన్ఎం వనజ, అనిత, కళావతి, లక్ష్మీబాయి అంగన్వాడి వర్కర్స్,, ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

పాఠశాలకు సమరయోధుల చిత్రపటాలు

చిత్రపటాలు అందజేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్ ఆగస్టు 07 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపాలిటీ కొల్లకుంట గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థులు అనిల్ కుమార్, కుమ్మర సురేష్ తమ వంతు సేవగా 10 మంది స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలను అందజేశారు. తాము విద్యనభ్యసించిన పాఠశాలకు పూర్వ విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలను అందించడం పట్ల మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను విద్యార్థులకు పరిచయం చేయడంతో పాటు, వారిలో దేశభక్తి భావాలను పెంపొందించేందుకు ఈ చిత్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని దాతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి గంగప్ప పాల్గొని పూర్వ విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రత్నమ్మ, వైస్ చైర్మన్ రాజేశ్వరి, నాగరాజు, భారతి, వెంకటేశప్ప తదితరులు పాల్గొన్నారు.

శాకంబరి అలంకారంలో వాసవీ అమ్మవారు

మడకశిర టౌన్ ఆగస్టు 7 ప్రభాతవార్త

దేవిని అలంకరించిన దృశ్యం

మడకశిర పట్టణంలోని అమ్మవారిశాలలో వాసవి సీనియర్ మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అమ్మవారు శాకంబరి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. 50 రకాల కూరగాయలు, పండ్ల తో కన్యకా పరమేశ్వరి దేవిని అలంకరించారు. ఈ సందర్భంగా వాసవి సీనియర్ మహిళా సంఘం సభ్యులు మాట్లాడుతూ: రాష్ట్రంలో రైతులు పండించే మాటలు బాగా పండించి రైతులకు మంచి ధరలు పలికేల అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించమన్నారు. వర్షాలు సకాలంలో కురిసి ఆ తల్లి అనుగ్రహం వలన పాడి, పంటలు సమృద్ధిగా పెరిగి ప్రజలు, రైతులు ఆనందంగా జీవించలని వారు వెల్లడించారు. ముఖ్యంగా దేశ ప్ర జలంతా సుఖసంతోషాలతో తులతూగ గలరని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వాసవి సీనియర్ మహిళ సంఘం సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కామ్రేడ్ ఎం.వి. రమణ ద్వితీయ వర్ధంతి

ఆర్‌డీటీ ఆస్పత్రి వద్ద అన్నదానం

- ప్రజా ఉద్యమాలకు చిరస్మరణీయ నాయకుడిగా నివాళులు

కామ్రేడ్ రమణ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, ఆగస్టు 7 ప్రభాతవార్త

భూ పోరాట యోధుడు, విశాఖ ఉక్కు ఉద్యమ నాయకుడు కామ్రేడ్ ఎం.వి. రమణ ద్వితీయ వర్ధంతిని శుక్రవారం కళ్యాణదుర్గంలో సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డీటీ ఆస్పత్రి ముందు ఆయన చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ స్పష్టమైన సైద్ధాంతిక దృక్పథం, రాజీలేని కార్యాచరణ కామ్రేడ్ ఎం.వి. రమణ ప్రత్యేకత అని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు ఉద్యమం, భూ పోరాటాలు, రాయలసీమకు కృష్ణా జలాల సాధన కోసం ఆయన విశేషంగా కృషి చేశారని కొనియాడారు. పేదల భూహక్కుల కోసం పోరాడి వందల ఎకరాల భూమిని పంపిణీ చేయడంలో కీలక పాత్ర పోషించారని, సాధారణ జీవనం గడుపుతూ పార్టీ కార్యకర్తలకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. మరణానంతరం తన భౌతిక దేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం దానం చేయాలన్న ఆయన నిర్ణయం సేవాభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల, పట్టణ నాయకులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ రిలే దీక్షలు సిగ్గుచేటు

టిడిపి విమర్శ

మీడియాతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

హిందూపురం ఆగస్టు 7 ప్రభాతవార్త

తన ఐదేళ్ల పాలనలో ఒక ఉద్యోగం కూడా ఇవ్వకుండా ప్రజలను దగా చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రిలే దీక్షలు చేయడం సిగ్గుచేటు అని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. స్థానిక ప్రెస్ క్లబ్లో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ లు జెవి అనిల్ కుమార్, రమేష్ కుమార్, టిడిపి జిల్లా మాజీ అధ్యక్షులు వడ్డే అంజినప్ప, టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్ మాట్లాడుతూ గొడ్డలి పార్టీ రిలే దీక్షల ముసుగులో డ్రామాలాడుతోందని ఘాటుగా విమర్శించారు. అటు వైజాగ్ నుంచి ఇటు అనంతపురం, సత్యసాయి జిల్లాల వరకు అనేక ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలను కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ డీఎస్సీ నియామకాలతో వేలాదిమందికి టీచర్ ఉద్యోగాలు కల్పించగా ఇందులో అక్రమాలు జరిగాయని తప్పుడు ఆరోపణలు చేస్తూ ఆయన రాజీనామా చేయాలని వైసీపీ డిమాండ్ చేయడం హాస్యాస్పదమని కొట్టి పారేశారు. సమావేశంలో టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎస్ అమర్నాథ్, సతీష్ కుమార్, పూలకుంట మంజునాథ్, వడ్డే నవీన్, షఫీ మొదలగు వారు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో పేరుకుపోయిన ప్రజా ఫిర్యాదులు

30 రోజుల్లో 17 ఫిర్యాదులు.. పరిష్కారం కేవలం 3 మాత్రమే

విలేకరులకు వివరిస్తున్న రెవెన్యూ సిబ్బంది

శెట్టూరు ఆగస్టు 07 ప్రభాతవార్త

తహసీల్దార్ కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం కనిపిస్తోంది. గత 30 రోజుల్లో మొత్తం 17 ఫిర్యాదులు అందగా, వాటిలో కేవలం 3 ఫిర్యాదులను మాత్రమే అధికారులు పరిష్కరించారు. ఇంకా 14 ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండటంతో బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల వివరాల ప్రకారం అందిన ఫిర్యాదుల్లో 14 భూ సంబంధితవి, ఒకటి రేషన్ కార్డుకు, రెండు సర్వేలకు సంబంధించినవి. ఇప్పటివరకు పరిష్కార శాతం కేవలం 17.64 శాతం మాత్రమే నమోదైంది. పెండింగ్‌లో ఉన్న కేసులపై ఆర్ఐలు, వీఆర్‌వోలు విచారణ చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అలాగే ఈ నెలలో ఐదు డాటెడ్ ల్యాండ్స్ సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. 2018 నుంచి పెండింగ్‌లో ఉన్న కొన్ని దరఖాస్తులకు ఇటీవల డీఎల్‌సీ సమావేశంలో ఆమోదం లభించిందని, మరో నాలుగు సెక్షన్ 22ఏ దరఖాస్తులు కూడా ఆమోదం పొందినట్లు వెల్లడించారు. అయితే, వచ్చిన ఫిర్యాదుల్లో అత్యధికం ఇంకా పెండింగ్‌లో ఉండటంతో వాటి పరిష్కారాన్ని అధికారులు వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఏళ్లుగా నిరుపయోగంగా అంగన్వాడీ భవనాలు

పట్టించుకోని అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు

కనేకల్లు ఆగస్టు 07 ప్రభాతవార్త

నిరుపయోగంగా ఉన్న అంగనవాడి భవనం

పట్టణంలో కొన్ని సంవత్సరాలుగా అంగన్వాడీ సెంట ర్లకు సంబంధించిన భవనాలు నిరుప యోగంగా పడి ఉండటంపై స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. లక్షల రూపాయల ప్రజాధ నంతో నిర్మించిన ఈ అంగన్వాడీ భవనాలు ఉపయోగం లోకి రాకుండా నిర్లక్ష్యంగా వదిలేయ డం పట్ల అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రి వెనుక భాగంలో మారెమ్మ గుడి సమీపంలో ఉన్న ఒకటో సెంటర్ భవనం, అలాగే ఒకటో వార్డులో మటన్ మార్కెట్ వెనుక భాగంలో ఉన్న మరో అంగన్వాడీ భవనం సంవత్సరాలుగా పాడైపోయి దుర్వాసనతో నిండిపోయిన పరిస్థితి నెలకొంది. ఈ భవనాలను మనుషులు, మూగజీవాలు మలమూత్ర విసర్జన కోసం ఉపయోగించుకుంటున్నారని, అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. చిన్నారులకు ఉపయోగపడాల్సిన అంగన్వాడీ కేంద్రాలు ఇలా నిర్వీర్యంగా మారడం బాధాకరమని వారు పేర్కొన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ భవనాలకు మరమ్మత్తులు చేపట్టి, అంగన్వాడీ సెంటర్లను పునఃప్రారంభించాలని, చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఘనంగా ఠాగూర్ వర్ధంతి వేడుకలు

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని పెన్షనర్ల కార్యాలయంలో శుక్రవారం విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ 85వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తొలిసారి నోబెల్ బహుమతి పురస్కారం ఆయనకు దక్కిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, కోశాధికారి కుళ్లాయిబాబు, లక్ష్మినారాయణరెడ్డి, ఫక్రుద్దీన్, ఓబులేసు, గోవిందప్ప, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలవారోత్సవాలు

తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

లేపాక్షి, ఆగస్టు 7 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను శుక్రవారం ఐసిడిఎస్, ఆరోగ్యశాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి స్థానిక బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో వైద్యాధికారులు డాక్టర్ వెంకటచిరంజీవి, డాక్టర్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ఇచ్చే ముర్రుపాలు పసికందు ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరమని, ఇది బిడ్డకు తొలి టీకాగా పనిచేస్తుందని పేర్కొన్నారు. అనంతరం ప్రసూతి, బాలింతల పోషణపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం, సిహెచ్ఓ సీతా మహాలక్ష్మి, పిహెచ్ఎన్ భాగ్య లక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ ఉషారాణి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సునీతాబాయి, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడి కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జనాభా లెక్కల హ్యాండ్ బుక్ అత్యంత ప్రామాణికమైన పత్రం

- అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ వెల్లడి
- జనాభా లెక్కల హ్యాండ్ బుక్‌పై శిక్షణ తరగతుల పరిశీలన

శిక్షణకు హాజరైన ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ ఓ.ఆనంద్

ఉరవకొండ, ఆగస్టు 7 ప్రభాతవార్త

జనాభా లెక్కల హ్యాండ్ బుక్ అత్యంత ప్రామాణికమైన పత్రమని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. ఉరవకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా జనాభా లెక్కల హ్యాండ్ బుక్ వివరాల నమోదుపై జరుగుతున్న శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. శిక్షణకు హాజరైన ఉద్యోగులను ఉద్దేశించి కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ వివరాల నమోదు ప్రక్రియపై అవగాహన పెంచుకోవాలన్నారు. జిల్లా జనాభా లెక్కల హ్యాండ్ బుక్ అత్యంత ప్రమాణికమైన పత్రమని గ్రామాలు,



శిక్షణ గురించి ఆరా తీస్తున్న కలెక్టర్ ఓ.ఆనంద్

పట్టణాల్లో ప్రతి ప్రాంత, ప్రతి రంగానికి సంబంధించిన సమగ్ర సమాచారం తోనే భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలు రూపొందించబడుతాయన్నారు. శిక్షణ పొందిన వారందరూ నాణ్యమైన సమాచారాన్ని సేకరించేందుకు కృషి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యతగా వ్యవహరించి ఖచ్చితమైన గణాంకాలతో వివరాలు సేకరించాలని కలెక్టర్ ఓ.ఆనంద్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, తహశీల్దార్ పి.జి.అరుణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మండల రైతులకు ఎల్నినో ప్రభావం నివారణ గురించిన అవగాహన కార్యక్రమం

కుందుర్పి ఆగస్టు 7 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా వున్న 16 రైతు సేవా కేంద్రాల పరిధిలో గల గ్రామాలలో రైతులకు మండల వ్యవసాయా శాఖ ఆధ్వర్యంలో ప్రస్తుతము నెలకొన్న వర్షాభావ పరిస్థితులకు కారణమైన ఎల్నినో ప్రభావం, నివారణ కార్యాచరణ ప్రణాళిక గురించి మండల వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఈ రోజు కుందుర్పి మండలం లోని మహంతపురం రైతుసేవా కేంద్ర గ్రామంలో క్షేత్ర స్థాయిలో పంటల ప్రస్తుత పరిస్థితి నీటి కొరత వల్ల పంట వాడిపోవడం లేదా ఎండిపోవడం, చీడపీడల ఉధృతి, ఉద్యాన పంటల పరిస్థితి, బీడు లేదా సాగుచేయని భూముల వివరాల వంటి అంశాలు అంచనా వేయడం క్షేత్ర స్థాయి లోగుర్తించినకరువుపరిస్థితులకు తగు విధంగా నివారణ చర్యలు, తక్షణమే ఇవ్వవలసిన ప్రణాధార నీటి తడులు, ప్రతికూల వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నీటితడులు, విత్తనగుళికలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులకు తట్టుకునే ప్రత్యా మ్నాయ పంటలు, అంతరపంటలు, పంట నిర్వహణ వంటి పరిష్కార చర్యలు, సూచించడం. బీడుగా వున్న సాగుచేయని భూముల్లో స్వల్పకాలిక ప్రత్యామ్నాయ పంటలు వేయడం లేదా వర్షాభావ పరుస్థితి పరిణామాలవల్ల తీవ్రంగా దెబ్బతిన్న భూముల్లో మరల స్వల్ప కాలిక పంటలు సాగుచేసే విదంగ ప్రోత్సహించడం. కార్యక్రమం పురోగతిని ఏ పి ఏ ఐ ఎం ఎస్ 2.0 ద్వారా పా రదర్శకంగా పర్యవేక్షించడం, ఫార్మర్ ఆప్ ద్వారా రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వడం. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగుచేసిన శిలీంధీ పొలాలను పరిశీలించడం, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించ డం. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి విజయ కుమార్ బత్తిని, మండల వ్యవసాయ విస్తరణ అధికారి కులశేఖర్ రెడ్డి, రైతు సేవా కేంద్ర సిబ్బంది రమ్య, శంకర్, శిదీగి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వెంకటేశలు, రైతన్న మీకోసం కమిటీ సభ్యులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

నేడు సీతారామ చెక్కభజన గజ్జల పూజ

కంబదూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త



నిర్వాహకుడు సుధాకర్

కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామంలో శనివారం రాత్రి సీతారామ చెక్కభజన గజ్జల పూజ కార్యక్రమాన్ని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్నట్లు నిర్వాహకుడు సుధాకర్ శుక్రవారం తెలిపారు. శనివారం రాత్రి 8:30 గంటలకు ముత్తువకుంట్ల బృందం ఆధ్వర్యంలో చెక్కభజన గజ్జల పూజ కార్యక్రమం ప్రారంభం కానుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితుడిగా రిటైర్డ్ ఎస్సై రాజేంద్ర నాయక్ హాజ రుకానున్నట్లు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సహకరించి విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి

కణేకల్, ఆగస్టు 7 ప్రభాతవార్త

కణేకల్ మండలంలోని శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో శుక్రవారం బీజేపీ మండల సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడు కురుబ తిప్పేస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత బలోపేతం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు చేపట్టాల్సిన కార్యాచరణ, "మన ఊరి-మన జెండా" కార్యక్రమం, కార్యకర్తల సమస్యలు, రైతుల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రతి కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉండాలని నాయకులు సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి, బీఎల్ఏ1 టోలీ సభ్యురాలు శ్రీమతి గలగల నేత్రావతి బీఎల్ఏ2 బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి విశేష కృషి చేసినందుకు ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కురువ నాగరాజు, మండల ఇన్‌చార్జి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఓ. తిమ్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, హీరో జీరావు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మల్లయ్య చౌదరి, విజయ్ కుమార్, నరేంద్ర, ఉమేష్‌తో పాటు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రెవెన్యూ రికార్డులను జాగ్రత్తగా భద్రపర్చాలి

- అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశం
- సబ్ జైలులో నిర్వహిస్తున్న రికార్డుల గది పరిశీలన

సబ్ జైలులో రికార్డుల గదిని పరిశీలిస్తున్న కలెక్టర్ ఓ.ఆనంద్

నవీకరిస్తున్న పాత తహశీల్దార్ కార్యాలయంలో పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ఓ.ఆనంద్

ఉరవకొండ, ఆగస్టు 7 ప్రభాతవార్త

రెవెన్యూ రికార్డులను జాగ్రత్తగా భద్రపర్చాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శుక్రవారం ఆయన ఉరవకొండ మండల తహశీల్దార్ కార్యాలయంను సందర్శించి స్థానిక సబ్‌జైల్‌లో నిర్వహిస్తున్న రెవెన్యూ రికార్డుల గదిను తనిఖీ చేశారు. రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ అసైన్డ్ భూముల స్కెచ్‌లు, భూ సర్వేల డైగ్లాట్ తదితర పత్రాలను జాగ్రత్తగా భద్రపర్చాలన్నారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలు వాటి పరిష్కారానికి

పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీల పరిష్కారంపై ఆరా తీస్తున్న కలెక్టర్ ఓ.ఆనంద్

చేపడుతున్న చర్యలు గురించి స్థానిక అధికారులతో ఆరా తీసిన కలెక్టర్ ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలని తమ పరిధిలో లేని సమస్యలుంటే వాటిని ఎందుకు పరిష్కరించలేదో అర్జీదారునికి తెలియజేయాలన్నారు. రెవెన్యూ పరమైన అంశాలపై స్థానిక అధికారులతో ఆరా తీశారు. అనంతరం బ్రిటీష్ కాలం 1910లో నిర్మించగా ప్రసుత్తం నవీకరణ పనులు జరుగుతున్న పాత తహశీల్దార్ భవన సముదాన్ని పరిశీలించి పనులు జరుగుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.జి.అరుణ, ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ ఉన్నారు.

సీబీఐ విచారణ అంటే ప్రభుత్వం భయపడుతోంది..!

- పారదర్శకంగా డీఎస్సీ నిర్వహించలేదనే విచారణ జరుపమంటున్నాం
- నష్టపోయిన బాధిత అభ్యర్థులకు న్యాయం జరిగేంతవరకు పోరాటం
- వైఎస్సార్‌సీపీ రాయలసీమ జోనల్ అధికార ప్రతినిధి కె.వి.రమణ
- ఉరవకొండలో 2వ రోజు కొనసాగిన వైఎస్సార్‌సీపీ రిలే నిరాహార దీక్షలు

రిలే నిరాహారదీక్ష శిబిరంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ



రాయలసీమ జోనల్ అధికారి ప్రతినిధి కె.వి.రమణ

ఉరవకొండ, ఆగస్టు 7 ప్రభాతవార్త

డీఎస్సీ-2025లో భారీగా అక్రమాలు జరిగాయని అందుకే కూటమి ప్రభుత్వం సీబీఐ విచారణకు భయపడుతోందని వైఎస్సార్‌సీపీ రాయలసీమ జోనల్ అధికారి ప్రతినిధి కె.వి.రమణ అన్నారు. డీఎస్సీ-2025 స్కాంపై సీబీఐ విచారణ జరిపించాలన్న డిమాండ్‌తో వైఎస్సార్‌సీపీ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం రెండవ రోజు ఉరవకొండలో కొనసాగగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.వి.రమణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత పెట్టిన తొలి సంతకంకు అనుగుణంగా 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని మెగా డీఎస్సీను నిర్వహించగా అందులో జరిగిన అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా ఇటీవల వెలుగు చూశాయన్నారు. ప్రతిభకు పట్టం కట్టి నియామకాలు జరిపాల్సి ఉండగా లక్షలాది రూపాయలకు అనర్హులకు అనేకమందికి ఉద్యోగాలు అమ్ముకోవడం అత్యంత దారుణమన్నారు. స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీలో విచ్చలవిడితనం జరిగిందని క్రీడలంటేనే తెలియని వారికి ఉద్యోగులు ఇచ్చేశారని మండిపడ్డారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామాచేసి సీబీఐ విచారణ జరిపించి సచ్చీలుడని నిరూపించుకోవాలన్నారు. విద్యార్థి, యువజనుల ఆందోళనలకు ఏ ప్రభుత్వమైనా దిగిరావాల్సిందేనని మోన్న ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీపై జరిగిన ఆందోళనే ఇందుకు నిదర్శనమన్నారు. ఆందోళన నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయగా కేంద్రం పరీక్షల నిర్వహణలో అనేక మార్పులు చేపట్టాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రంలోనూ అదే తరహాలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఉద్యమం కొనసాగుతోందని ప్రభుత్వంలో కదలిక వచ్చే వరకూ పోరాటం కొనసాగుతుందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని, ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ భృతి నెలకు 3వేల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్‌కుమార్, పట్టణ అధ్యక్షులు ఈడిగ ప్రసాద్, రూరల్ మండల అధ్యక్షులు జి.ఎర్రిస్వామిరెడ్డి, సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, ఏఎంసీ మాజీ ఛైర్మెన్ బోయ సుశీలమ్మ, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.బసవరాజు, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, బీసీ

రైతుల సేవలో ఎపిఎస్పిడిసిఎల్ మరో ముందడుగు

మొబైల్ యాప్ ద్వారా వ్యవసాయ విద్యుత్ సర్వీసు దరఖాస్తు సీనియారిటీ

ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి

ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 7 ప్రభాతవార్త

ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలో వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన, సత్వర సేవలందించేందుకు కృషి చేస్తున్నామని ఆ సంస్థ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో రైతులు వ్యవసాయ విద్యుత్ సర్వీసుకు దరఖాస్తు చేసి, మెటీరియల్, పనుల నిర్వహణ కోసం నగదును చెల్లించినప్పటి నుంచి విద్యుత్ శాఖ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి వుండేదన్నారు. అయితే ప్రస్తుతం వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరు ప్రక్రియలో జాప్యాన్ని అరికట్టడంతోపాటు నిబంధనల ఉల్లంఘనకు అవకాశం లేకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. గతంలో ఈ ప్రక్రియలో ఉల్లంఘనలకు పాల్పడిన అధికారులు, సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరులో పారదర్శకతను పెంపొందించడంతోపాటు రైతులకు సకాలంలో సర్వీసులను మంజూరు చేయాలనే ఉద్దేశంతో ఈ అంశంలో సంస్కరణలను చేపడుతున్నామన్నారు. వ్యవసాయ విద్యుత్ సర్వీసు దరఖాస్తు సీనియారిటీని తెలుసుకోండిలా. మొదటగా ఎపిఎస్పిడిసిఎల్ మొబైల్ యాప్ను స్మార్ట్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలి .యాప్ లాగిన్ కావాలి.న్యూ కనెక్షన్పై క్లిక్ చేయాలి,ఎల్టి అప్లికేషన్ స్టేటస్ ను క్లిక్ చేయాలి,అప్లికేషన్ నంబరును నమోదు చేయాలి,తద్వారా అప్లికేషన్ ప్రస్తుత స్థితిని స్మార్ట్ ఫోన్ అందుబాటులో లేని రైతులు విద్యుత్ శాఖ కార్యాలయాల వద్ద అందుబాటులో వుంచిన సీనియారిటీ జాబితాను పరిశీలించి తమ దరఖాస్తు స్థితిని తెలుసుకోవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రైతన్నా మీకోసం - ఎల్.నినో మిటిగేషన్ యాక్షన్ ప్లాన్

జిల్లాలోని అన్ని మండలాలు, అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో ప్రారంభించారు

రైతులకు సూచనలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి సాలు రెడ్డి

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 7 ప్రభాతవార్త

ఈ రైతన్నా మీకోసం" ప్రచార కార్యక్రమం రాబోయే 9 వారాలపాటు కొనసాగుతుంది. విలేజ్ లెవల్ యాక్షన్ కమిటీలలో రైతు సేవా కేంద్ర సిబ్బంది, వ్యవసాయ అధికారులు, వెటర్నరీ అసిస్టెంట్లు, ఫిషరీస్ అసిస్టెంట్లు, ప్రోగ్రెసివ్ ఫార్మర్లు, పిఏ సి ఎస్ ప్రతినిధులు, నీటి పారుదల సంఘాల ప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యులు , రిసోర్స్ పర్సన్లు పాల్గొని రైతుల పంట పొలాలను సందర్శించి రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, సూచనలు అందిస్తున్నారని జిల్లా వ్యవసాయ అధికారి సాలు రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి, అనంతపురము వారు 74 ఉడేగోళం గ్రామం, రాయదుర్గం మండలములో రైతన్నా మీకోసం - ఎల్.నినో మిటిగేషన్ యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది, అలాగే ఆ గ్రామములో గ్రామా సభలో రైతుతో మాట్లాడి, పంట పొలాలను సందర్శించారు,ఇంటింటి ప్రచారములో పాల్గొనడం జరిగినది. అదేవిధంగా వ్యవసాయ అధికారులు మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు తమ పరిధిలోని రైతులకు రైతు సేవా కేంద్రాల ద్వారా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి సాలు రెడ్డి సూచించారు.

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కేక్ కట్‌చేస్తున్న దృష్యం

బుక్కరాయసముద్రం ఆగష్టు 7 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ ఆదేశాల మేరకు 12వ జాతీయ చేనేత దినోత్సవం నియోజకవర్గం పరిదిలోని పుట్లూరు మండల కేంద్రంలో వైసీపీ మండల అధ్యక్షుడు మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం చేనేత విభాగ అధ్యక్షుడు మాడిశెట్టి సురేష్ అధ్యక్షతన కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి నిమ్మల భాస్కర్,పుట్లూరు మండల చేనేత విభాగ అధ్యక్షుడు వీరనారాయణ, దయ్యాలకుంటపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు రఘునందన్,సూరేపల్లి నాగేంద్ర,నార్పల రామాంజినేయులు,బండారు మారుతి,చేనేత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పిటిసిని పరామర్శించిన టిడిపి నాయకులు

అనంతపురం రూరల్, ఆగస్టు 07 ప్రభాతవార్త :



వేణుగోపాల్‌ను పరామర్శిస్తున్న టిడిపి నాయకులు

అనంతపురం రూరల్ మండలం మాజీ జెడ్పిటిసి గత ఐదు రోజుల క్రితం కాలు విరిగి హాస్పిటల్లో చికిత్స పొంది తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మండల కన్వీనర్, జింకసూర్య నారాయణ, నాయకులు అల్లి పీరా, నాగభూషణం, స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి... అభివృద్ధితో పాటు నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. పుట్టపర్తి అభివృద్ధికి ఇది గేమ్ చెంజర్ గా నిలుస్తుందని తెలిపారు. అంతేకాకుండా త్వరలో పుట్టపర్తికి ఇంటర్నేషనల్ సంస్థలు రానున్నాయని వెల్లడించారు. రైతుల గౌరవాన్ని కాపాడేలా ప్రభుత్వ రాజముద్రతో, రైతు ఫోటోతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవనోపాధుల కార్పొరేషన్ డైరెక్టర్ యశోద రాయుడు ,రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు సహకార సొసైటీ అధ్యక్షులు చెన్నకృష్ణ ,ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు ,తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ లలితా రవీంద్రారెడ్డి ,లావణ్య ,గంగాధర్ , జంగం వెంకటరాముడు, కిష్టప్ప , రామానాయుడు ,చంద్ర ,మంజు సుధీర్, చంద్రశేఖర్ ,జయరాం ,శ్రీనివాసులు , హరి ,క్లస్టర్ ఇంచార్జిలు ,బూత్ కన్వీనర్లు,కో కన్వీనర్లు, యూనిట్ ఇంచార్జులు,గ్రామ కమిటి సబ్యులు ,డీలర్లు , యానిమీటర్లు ఫీల్డ్ అసిటెంట్లు టీడీపీ నాయకులు కార్యకర్తలు, కూటమి నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైతులు స్వల్పకాలిక పంటలు వేసుకోవాలి.

అనంతపురం రూరల్, ఆగస్టు 07 ప్రభాతవార్త :

పంటల సాగు పైన ఎల్ నినో పరిస్థితి అంచనా రూరల్ మండలంలోని అన్ని రైతు సేవా కేంద్ర పరిధిలో ఏల్నినో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువగా నమోదై పంటలపై ప్రభావం చూపుతుంది కాబట్టి స్వల్పకాలిక పంట కాల పరిమితి గల పంటలు అలసంద పెసర సజ్జ కోర్ర ఉలువ మొదలైన పంటలను సాగు చేసుకోవాలి, రైతులు తమ పొలంలోని వర్షం పడినప్పుడు నీటిని తమపొలం నుండి బయటకు వెళ్లకుండా ఫారం ఫ్రాన్డ్స్, చెక్ డ్యాన్స్, చిన్న చిన్న కందకాలు అలాగే ప్రతి రైతు విత్తనాలు విత్తేటప్పుడు పి.ఎం.డి.ఎస్ పద్ధతిలొ చిన్న గుళికలుగా తయారు చేసుకుని విత్తుకోవాలని తెలియజేశారు.మండలంలోని అన్ని గ్రామాలలో ఎల్ నినో మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.కంది పంటలో ప్రస్తుతం ఎల్ నినో కారణంగా ఉన్న బెట్టపరిస్థితులుఅధిగమించడానికి రైతులందరూ పొటాషియం నైట్రేట్ 5గ్రాములు లీటరు నీటికి చొప్పున, మూడు గ్రాముల బోరాన్ మిశ్రమాన్ని కలిపి ఒక లీటర్ నీకు చొప్పున 200 లీటర్ల గాను ఒక ఎకరానికి పిచికారి చేయలని తెలిపారు.

ప్రస్తుతము సాగు చేసిన పంటల్లో సూచనలు

కంది , ఆముదంలో మొక్కల సాంద్రత తక్కువ చేయించడం వలన ఎక్కువ దిగుబడి పొందవచ్చు. ఆముదం , కంది పంటలలో ఎక్కువ వత్తుగా ఉన్న మొక్కలను తొలగించి వరుసలో మొక్కకు మొక్కకు మధ్య 20 సెం.మీ దూరం ఉండేలా చూసుకోవాలి. విత్తిన 30, 60 రోజులకు గుంటకతో గాని, గొర్రుతో గాని అంతర కృషి చేయడం ద్వారా కలుపు నివారణతో పాటుగా నేలలో తేమను రక్షించు కోవచ్చున్నారు. ఆగష్టు మాసములో వర్షం వచ్చిన తర్వాత తేలికపాటి నేలల్లో స్వల్పకాలిక కాల పరిమితి గల జొన్న, కొర్ర , సజ్జ , పెసర , అలసంద మేత జొన్న, ఉలవలు వంటి పంటలను వేసేందుకు సిద్ధం కావాలని రైతులకు సూచించారు. ఈనెల 15వ తేదీ వరకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ప్రీమియం కట్టడానికి కాల పరిమితి ఉంది కాబట్టి రైతులందరూ వాతావరణ భీమా ప్రధానమంత్రి పంటల భీమా ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తప్పనిసరిగా నమోదు చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించి, నీటి పొదుపునీటివినియోగంలో జాగ్రత్తవహించిభూమిలో తేమ ఆరిపోకుండా తగు జాగ్రత్తలుతీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మరియు ఇన్చార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులువెంకటకుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బి మురళీకృష్ణ యు భాగ్యశ్రీ ,రైతు సేవ కేంద్ర సిబ్బంది ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సర్వేలను సకాలంలో పూర్తి చేయాలి.

రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, ఆగస్టు 07: ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు అధికారి నస రారెడ్డి సిబ్బందికి తెలియజేశారు. అనంతపురం రూరల్ మండలం పూలకుంట, కాటిగాని కాలువ స్వర్ణ గ్రామం కార్యాలయాలను శుక్రవారం జిల్లా స్వర్ణ గ్రామస్వర్ణ వార్డు అధికారి నసరా రెడ్డి సందర్శించి సిబ్బంది హాజరు మరియు సంబంధిత రికార్డులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సకాలంలో హాజరు నమోదు చేయాలని, ఇంచార్జీ తీసుకున్న సిబ్బంది నిర్ణీత పని దినాలలో ప్రజలకు ఖచ్చితంగా అందుబాటులో ఉండాలని తెలియజేశారు.అదేవిధంగా ప్రభ్నుత్వ చేపట్టిన సర్వేలను సకాలం లో పూర్తి చేసి, ప్రజల సమస్యలను సత్వరం పరిష్కారిస్తూ వారి నుంచి సానుకూల దృక్పథాన్ని పొందాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఇంచార్జ్ మండల స్వర్ణ గ్రామ అధికారి గణేష్, పంచాయతీ అభివృద్ధి అధికారులు సంతోష్ కుమార్, హరి,మరియు స్వర్ణ గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు గార్లదిన్నెలో వైఎస్సార్సీపీ రిలే నిరాహార దీక్ష

కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన మండల ప్రధాన కార్యదర్శి చీమల శ్రీనివాసులు.

మండల ప్రధాన కార్యదర్శి చీమల శ్రీనివాసులు

గార్లదిన్నె, ఆగస్టు 07,ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారం, డీఎస్సీ నియామకాల్లో జరిగినట్లు ఆరోపిస్తున్న అక్రమాలపై సీబీఐ విచారణ చేపట్టాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్సీపీ చేపట్టిన రిలే నిరాహార దీక్షల్లో భాగంగా నేడు గార్లదిన్నెలో దీక్ష నిర్వహించనున్నట్లు పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చీమల శ్రీనివాసులు తెలిపారు. నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్ పిలుపు మేరకు రిత్వక్ నేతృత్వంలో, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు వై. నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గార్లదిన్నెలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి రూ.3,000 అమలు చేయాలని, రైతు రుణమాఫీతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ దీక్ష ద్వారా డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువత, విద్యార్థులు, రైతులు, మాజీ ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు, ఆశా, అంగన్‌వాడీ సిబ్బంది, చేనేత కార్మికులు, ఆటో డ్రైవర్లు, మత్స్యకారులు, మహిళా సంఘాలు, ప్రజా సంఘాల ప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చీమల శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

చేనేత కార్మికులకు అండగా కూటమి ప్రభుత్వం- ఎమ్మెల్యే కాలవ

మొదటిపేజీ తరువాయి... ప్రాంతంలో సుమారు 250 మంది చేనేత కార్మికులకు ఈ సహాయం అందుతోందన్నారు. అంతేకాకుండా గుమ్మగట్ట మండలంలో సుమారు 300 మంది కంబళ్లను నేసే కార్మికులు ఉన్నారనీ వారిని కూడా నేతన్న సేవల్లో పథకం కింద లబ్ధిదారులుగా గుర్తించాలని చేనేత, జౌళి శాఖ మంత్రి సవితమ్మకు వినతిపత్రం అందించామన్నారు. ప్రభుత్వం దీనిపై సానుకూలంగా నిర్ణయం తీసుకుంటుందని, త్వరలోనే వారికి కూడా ఈ పథకం ద్వారా ప్రయోజనం అందుతుందని ఆశిస్తున్నామన్నారు. నేతన్న మగ్గం ఆగకూడదు.. నేతన్న కుటుంబంలో పొయ్యి ఆరిపోకూడదు.. చేనేత కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకోవాలి అన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్య మన్నారు. చేనేత కార్మికులు మాపై చూపిస్తున్న ఆదరణకు ఎప్పటికీ రుణపడి ఉంటామని, వారి ఆశీస్సులు, అండదండలు, ఆదరణ ఎల్లప్పుడూ తనపై, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ లపై ఉండాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే కాలవ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ఇంఛార్జి ప్రవీణ్, రాష్ట్ర మాజీ చేనేత డైరెక్టర్ నాటకశాల హనుమంతు, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, గుద్దిటి లోకేష్,ఎల్లప్ప,కాంబ్లీ రాజశేఖర్, మంతా సీన, ధనర్జున, వడ్డే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియంలో సౌకర్యాలు కరువై క్రీడాకారుల ఆవేదన

నార్పల ఆగస్టు 07 ప్రభాతవార్త

పెచ్చలు పెచ్చలుగా ఊడిన బ్యాట్మింటన్ పిక్

నార్పల మండల కేంద్రంలోని స్థానిక బాలుర పాఠశాల ఆవరణలోని క్రీడా మైదానంలో ఉన్న ఇండోర్ స్టేడియం లో సౌకర్యాలు లేక క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నార్పల క్రీడా మైదానం అంటే రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయికి వెళ్లిన క్రీడాకారులు గుర్తుకు వస్తారు. అలాంటి క్రీడామైదానంలోఉన్న ఇండోర్ స్టేడియంని ఎవ్వరు పట్టించుకోకుం డా గాలికివదిలేయ డంతో క్రీడాకారులు నిరుత్సాహ పడుతున్నారు. ఇండోర్ స్టేడియంలో బ్యాట్మింటన్ పిచ్ చాలా అధ్వానంగా ఉందని సంబంధిత ఇన్చార్జి లకు పలుమార్లు చెప్పిన పట్టించుకునే నాధు డు లేడని క్రీడాకారులు అసహనం వ్యక్తం చేస్తు న్నారు. బ్యాట్మింటన్ ప్రాక్టీస్ చేసేటప్పుడు కింద ఉన్న ఫ్లోరు ప్యాచులు ప్యాచలుగా ఉండటంతో ప్రాక్టీస్ చేయడం చాలా ఇబ్బం దిగా మారిందని క్రీడాకారులు తెలియజేశారు. క్రీడల్లో అత్యుత్తమస్థానానికి వెళ్లాలని తపనతో ప్రాక్టీస్ చేస్తున్న క్రీడాకారులకి ఇలాంటి చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తే క్రీడల్లో ఉత్సాహం వస్తుందన్నారు. గొప్పచరిత్ర ఉన్న ఈ క్రీడామైదాన్ని తీర్చిదిద్దేలా సంబంధిత అధికారులకి వాకర్లు, క్రీడాకారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇండోర్ స్టేడియం ఇన్చార్జ్ ప్రతాప్‌ని వివరణ అడగగా.. ఇండోర్ స్టేడి యంలో బ్యాట్మింటన్ పిచ్ పెచ్చులు పేచ్చులుగా ఊడిపోవడం వాస్తవమే అన్నారు. సంబంధిత అధికారులకి లికిత పూర్వకంగా తెలియజేశామన్నారు. త్వరలోనే సమస్య పరిష్కారం చేసి క్రీడాకారులలో నూతన ఉత్సాహం నింపుతామన్నారు.

ముఖ్యమంత్రి ని కలిసిన ఆలం

నార్పల ఆగస్టు 07, ప్రభాతవార్త

బాబు ని కలిసిన ఆలం నరస నాయుడు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడుని వెలగపూడి సచివాలయంలో ద్విసభ్య కమిటీ సభ్యులు, మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఆలంనరస నాయుడు మాట్లాడుతూ సింగనమల నియోజకవర్గం అభివృద్ధి విషయాలపై చర్చించమన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పలుసమస్యలపై సానుకూలంగా స్పందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

ఎల్ నినో ప్రభావ నివారణపై రైతులకు అవగాహన..

కోటంక గ్రామంలో ఎల్ నినో ప్రభావ నివారణపై రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

గార్లదిన్నె, ఆగస్టు07 ప్రభాతవార్త

ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "రైతన్నా మీకోసం-ఎల్ నినో ప్రభావ నివారణ కార్యాచరణ ప్రణాళిక" కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. వచ్చే రెండు నెలల పాటు మండలంలోని రైతు సేవా కేంద్రాల పరిధిలో అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతులకు అవగాహన కల్పించనున్నారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ కోటంక గ్రామంలో రైతు ఎర్రిస్వామి సాగు చేసిన పీఎండీఎస్ పంటను పరిశీలించి, ఎల్ నినో ప్రభావ నివారణ చర్యలు, పంటల మార్పిడి, నీటి పొదుపు పద్ధతులు, పంటల బీమా, ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలపై రైతులకు సూచనలు చేశారు.కార్యక్రమంలో ఏఈఓ హరి, వీఏఏ అశ్విని, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది నందిని, వెంకటరామిరెడ్డి మానస, ఉషా తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ విద్యార్థుల ఉన్నత చదువులకు ప్రోత్సాహమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి... ప్రారంభించినట్లు చెప్పారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు పిల్లలను మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాల వినియోగానికి దూరంగా ఉంచి చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కుటుంబ సభ్యులందరూ బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు కార్పొరేట్ స్థాయి మౌలిక వసతులు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, బెల్టులు, షూలు వంటి సౌకర్యాలను అందిస్తోందని తెలిపారు. అలాగే ఖితల్లికి వందనంఖి పథకం ద్వారా అర్హులైన ప్రతి విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, తిమ్మసముద్రం ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధి వల్ల స్థానిక యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

పాఠశాలల్లో బెంచీలు లేక... కింద కూర్చుంటున్న విద్యార్థులు...!

మొదటిపేజీ తరువాయి... ఇవ్వకపోవడంతో అవి అక్కడే ఉండిపోయాయి. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా మా పిల్లలను ఎందుకు కింద కూర్చో పెట్టారని హెచ్ఎం లను అడుగుతున్నారు. హెచ్ఎంలు మాత్రం ఒకటి రెండు రోజుల్లో వస్తాయని సర్ది చెబుతున్నారు. అలా దాదాపు రెండు నెలలు గడుస్తుంది. కానీ ఇప్పటికీ ఉన్నతాధికారి నుండి ఇలాంటి ఆదేశాలు రాకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలలకు అవసరమయ్యే బెంచీలను వెంటనే సరఫరా చేసి విద్యార్థులు అందరూ బెంచీలపైన కూర్చొని చదువుకునేలా చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. అయితే దీనిపైన ఉన్నతాధికారులు స్పందిస్తారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

విద్యార్థులు కింద కూర్చోవడం చూశాను
డీఈఓ డాక్టర్ ఎన్.అయూబ్ హుస్సేన్

జిల్లా కేంద్రంలోని రుద్రంపేట జడ్పీహెచ్ఎస్ ను శుక్రవారం ఉదయం తనిఖీ చేశాను. మొదటి అంతస్తు లోని తరగతి గదుల్లో చదువుకుంటున్న విద్యార్థులు కింద కూర్చోవడాన్ని గమనించాను. ప్రస్తుతము ఇతర పాఠశాలల్లో అదనంగా మిగిలి ఉన్న 814 బెంచీలను అవసరమయ్యే పాఠశాల జిల్లాకు తరలించడానికి రవాణా ఖర్చులు ఎవరు ఇస్తారన్న విషయంపై స్పష్టత ఇస్తాము. జిల్లాలోని పాఠశాలకు అవసరమయ్యే 22727 బెంచీలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటాము.

రెండేళ్లలో సీమ ప్రగతి కనిపించడం లేదా..

ఇంటింటికీ కూటమిలో ఎమ్మెల్యే దగ్గుపాటి..

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే, పార్టీ శ్రేణులు

అనంతపురం క్రైమ్ ఆగస్ట్ 7 ప్రభాతవార్త

రాయలసీమలో వైసీపీ హయాంలో ఫ్యాక్షన్ జరిగితే.. రెండేళ్ల కూటమి పాలనలో ప్రగతి వైపు వెళ్తోందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. 22వ డివిజన్ బుడ్డప్పనగర్ లో ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ చైర్మన్, అనంతపురం నియోజకవర్గ టిడిపి పరిశీలకుడు దేవేంద్రప్పతో కలిసి ఆయన పాల్గొన్నారు. రాజేంద్ర మున్సిపల్ స్కూల్ వద్ద ఎమ్మెల్యేకి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఆయన కూటమి నాయకులతో ఇంటింటికీ వెళ్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సంక్షేమ పథకాలు, నగరంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆరా తీశారు. ప్రజల నుంచి ఎమ్మెల్యే దగ్గుపాటికి మంచి స్పందన కనిపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఒక్క అర్బన్ నియోజకవర్గంలోని రూ.1,290 కోట్లు ఖర్చు చేశామన్నారు. కేవలం రూ.200కోట్లు రోడ్లు, డ్రైన్ల కోసమే ఖర్చు చేశామన్నారు. రెండేళ్లలో రూ.7కోట్లు సీఎంఆర్ఎఫ్ కింద సాయం చేసినట్టు తెలిపారు. 5ఏళ్ల వైసీపీ పాలనలో కోటి రూపాయలు కూడా ఇవ్వలేదన్నారు. జగన్ రెడ్డి 10లక్షలకోట్లు అప్పులు పెట్టి పోయినా.. రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టి ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నారన్నారు. ఇప్పటికే సూపర్‌సిక్స్ హామీలునెరవేర్చడంతో పాటు లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. రాయలసీమ ప్రాంతం గతవైసీపీపాలనలో వెనుకబాటుకు గురైందన్నారు. హార్టికల్చర్ హబ్ కోసం 40వేల కోట్లు కేటాయించారని.. పీపీపీ మోడల్లో 60వేల కోట్లు తెస్తున్నారన్నారు. రెండేళ్లలో ప్రఖ్యాత కంపెనీలు వేల కోట్ల పెట్టుబడులు పెట్టాయన్నారు. రాయలసీమ ప్రాంతం ఒక ప్రధాన పారిశ్రామిక హబ్‌గా మారుతోందన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్, రాయల్ ఎన్‌ఫీల్డ్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, అదానీ గ్రూప్ వంటి ఎన్నో ప్రముఖ గ్లోబల్, జాతీయ కంపెనీలు భారీ పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. సోలార్, విండ్ ప్లాంట్లు భారీగా వస్తున్నాయన్నారు. ఇది చంద్రబాబు మార్క్ అభివృద్ధి అని..రానున్న మూడేళ్లలో రాయలసీమ రూపురేఖలు మారుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, టిడిపి సీనియర్ నాయకుడు బుగ్గయ్య చౌదరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సంగా తేజస్విని, క్లస్టర్ ఇంచార్జ్ సాకే లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం పట్టుచీరకు ప్రపంచ బ్రాండ్ గుర్తింపు తీసుకొస్తాం

**మొదటిపేజీ త

ధర్మవరంలో విద్యా విప్లవానికి శ్రీకారం

విద్యా వికాసం-విద్యా వాహిని కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

30 పంచాయతీలు, 40 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వికాస కార్యక్రమాలు

విద్యా వికాసం-విద్యా వాహిని కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, విద్యార్థులతో ముచ్చటిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం, ఆగస్టు 7 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, వారికి సరైన మార్గదర్శకత్వం, నాణ్యమైన విద్య, వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం కల్పిస్తే దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకులుగా ఎదుగుతారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ అన్నారు. పట్టణంలోని శ్రీ గణేష్ మున్సిపల్ పాఠశాలలో సంస్కృతి సేవా సమితి సహకారంతో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వికాసం-విద్యా వాహిని కార్యక్రమాలను శుక్రవారం మంత్రి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ ప్రశ్నలు అడిగి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ప్రసంగించారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని, ప్రతిరోజూ కొత్త విషయాన్ని నేర్చుకునే అలవాటు పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే నేడు దేశంలో అత్యున్నత స్థానాల్లో ఉన్నారని గుర్తుచేస్తూ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, మాజీరాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్‌కలాంవంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలనిసూచించారు. 2,087మంది పదోతరగతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ.98 లక్షల వ్యయంతో ఉచిత సైకిళ్లు పంపిణీ చేయడంతో పాటు పరీక్ష ఫీజులను కూడా ప్రభుత్వమే భరించిందన్నారు. యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా నిర్వహించిన మెగా జాబ్ మేళా ద్వారా సుమారు 2,400 మందికి ఉద్యోగాలు లభించాయని, గ్రామీణ యువతకు బ్యాంకింగ్ ఉద్యోగాల కోసం ఉచిత కోచింగ్, వసతి కల్పిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా 25 మంది యువతకు సివిల్ సర్వీసెస్ పరీక్షల కోసం పూర్తిగా ఉచిత శిక్షణ, వసతి అందిస్తున్నామని, ధర్మవరం నుంచి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తయారవ్వాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు. సంస్కృతి సేవా సమితి సహకారంతో అమలవుతున్న విద్యా వికాసం కార్యక్రమం ద్వారా 30 పంచాయతీల్లో పాఠశాల అనంతరం ఉచిత విద్యా సహాయం, విద్యా వాహిని కార్యక్రమం ద్వారా 40 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్, పోటీ పరీక్షల అవగాహన, సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్కృతి సేవా సమితి ద్వారా రూ.2.47 కోట్లతో ఉచిత కంటి శస్త్రచికిత్సలు, రూ.1.87 కోట్లతో మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు, దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్వో ప్లాంట్లు, వాటర్ ఏటీఎంల ఏర్పాటు, హరిత ధర్మవరం వంటి పలు సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి సేవా సమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి, ఏకలవ్య ఫౌండేషన్ ప్రతినిధులు ప్రశాంత్, బాలకృష్ణ, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేను ఒక్కరోజు కూడా పాఠశాలకు ఆలస్యంగా వెళ్లలేదు

-తిరిగి సాయంత్రం కూడా ఇంటికి ఒక్క నిమిషం ముందుగా వెళ్లలేదు -ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలి - రుద్రంపేట జడ్పీహెచ్ఎస్ ను తనిఖీ చేసిన డీఈఓ

విద్యార్థులతో పుస్తకాన్ని చదివిస్తున్న డీఈఓ, డీవైఈఓ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో రుద్రంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎన్. అయూబ్ హుస్సేన్ డిప్యూటీ డీఈఓ శ్రీనివాసరావు తోకలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో పాటు ప్రేయర్‌లో పాల్గొన్నారు. ఆతర్వాత ఉపాధ్యాయుల అటెండెన్స్, లైబ్రరీని, తరగతి గదులను పరిశీలించారు. ఒక విద్యార్థిని తన తండ్రి గురించి రాసిన కవిత్వాన్ని విని డీఈఓ అభినందించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.... నేను ప్రాథమికపాఠశాల ఉపాధ్యాయులుగా, గణితం స్కూల్ అసిస్టెంట్ గా పని చేశాను. డైట్ లెక్చలర్‌గా పనిచేశాను. నేను ఉపాధ్యాయుడిగా, లెక్చలర్ గా పనిచేస్తున్న రోజుల్లో ఏ ఒక్కరోజు కూడా పాఠశాలకు ఆలస్యంగా వెళ్లలేదని, తిరిగి సాయంత్రం ఇంటికి ఒక్క నిమిషం ముందుగా వెళ్లకుండా క్రమశిక్షణతో విధులు నిర్వర్తించానని ఉపాధ్యాయులకు గుర్తు చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలన్నారు. మీకు ఎవరు ఆదర్శం అని విద్యార్థులను అడిగితే వెంటనే ఉపాధ్యాయులు పేరు చెప్పేలా ఉపాధ్యాయులు ఉండాలన్నారు. ఉపాధ్యాయులు నిత్యం విద్యార్థి అని, ప్రతిరోజు ఉపాధ్యాయులు కొత్త ఆవిష్కరణలు చేయాలన్నారు. విద్యార్థులు దేని పట్ల ఆసక్తి చూపుతున్నారో అందులో ముందుకు వెళ్లేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు కూడా మంచి ఆలోచనలు చేయాలని, మనం ఎలా ఆలోచన చేస్తే మన జీవితం కూడా అలాగే ఉంటుందని సూచించారు. మనపై తల్లిదండ్రులు ఏ నమ్మకం పెట్టుకున్నారో ఆ నమ్మకాన్ని ఒమ్ము చేయకూడదు అనే ఆలోచన ఉండాలని, అలా నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ఉంటే భగవంతుడు కూడా సహకరించి, ఆశీర్వదిస్తారన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు చెప్పే ప్రతి అంశాన్ని శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు కూడా ప్రతి ఒక్కరు పాస్ అయి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఏపీఓ మంజునాథ్, హెచ్ఎం సుమంగళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామీణ విద్యార్థుల్లో దాగివున్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడమే లక్ష్యం

-నియోజకవర్గస్థాయి క్రీడా పోటీల ముగింపులో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

-పోటీల్లో గెలుపొందిన జట్లు, క్రీడాకారులకు మెడల్స్, క్రీడాసామాగ్రి ప్రదానం

అనంత స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ నియోజకవర్గస్థాయి క్రీడాపోటీల కార్యక్రమం మాట్లాడుతున్న కలెక్టర్ ఓ.ఆనంద్

ఉరవకొండ, ఆగస్టు 7 ప్రభాతవార్త

గ్రామీణ విద్యార్థుల్లో దాగివున్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసి వారిని మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్నదే తన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. అనంత స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్-2026లో భాగంగా ఉరవకొండలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతున్న నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీల ముగింపు కార్యక్రమంలో శుక్రవారం కలెక్టర్ పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వళనచేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి క్రీడా పోటీలను ప్రారంభించి ఆసక్తిగా తిలకించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి మరింత మెరుగైన శిక్షణ ఇప్పించి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిల్లో రాణించేలా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని అప్పుడే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందన్నారు. విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న క్రీడలను ఎంపిక చేసుకొని వాటిలో రాణించడానికి ప్రయత్నించాలన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు క్రీడా సామాగ్రి, వ్యక్తిగత మెడల్స్ పంపిణీ చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, తహశీల్దార్ పి.జి.అరుణ, డీఎస్‌డీవో మంజుల, ఎంఈవోలు హెచ్.ఈశ్వరప్ప, పి.రమాదేవి, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.హెచ్.బి.షాషావలి, ఎస్.కె.ఉన్నత పాఠశాల హెచ్ఎం కె.సత్యనారాయణ, పంచాయతీ పరిపాలన అధికారి సయ్యద్ షామీర్, జూడో కోచ్ ఆలీ, స్పోర్ట్స్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ సి.మారుతీప్రసాద్, సూ ఖల్ గేమ్స్ సెక్రెటరీ శ్రీనివాసులు, వివిధ మండలాల వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నియోజకవర్గస్థాయి క్రీడా పోటీల విజేతలు వీరే:

నియోజకవర్గస్థాయి క్రీడా పోటీల విజేతల వివరాలను స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సి.మారుతీప్రసాద్ వెల్లడించారు. ఖోఖో బాలికల విభాగంలో ఉరవకొండ జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాల జట్టు విన్నర్స్‌గా నిలువగా, వజ్రకరూరు మండలం హోతూరు జెడ్పీహెచ్ఎస్ జట్టు రన్నర్స్‌గా నిలిచింది. బాలుర విభాగంలో వజ్రకరూరు మండలం హోతూరు జట్టు విన్నర్స్‌గా నిలువగా ఉరవకొండ జెడ్పీ సెంట్రల్ హైస్కూల్ జట్టు రన్నర్స్‌గా నిలిచింది. కబడ్డీ బాలికల విభాగంలో కూడేరు కేజీబీవీ జట్టు విన్నర్స్‌గా నిలువగా, వజ్రకరూరు మండలం చాబాల జట్టు రన్నర్స్‌గా నిలిచింది. వాలీబాల్ బాలుర విభాగంలో ఉరవకొండ మండలం బూదగవి జెడ్పీహెచ్ఎస్ జట్టు విన్నర్స్‌గా నిలువగా, వజ్రకరూరు జట్టు రన్నర్స్‌గా నిలిచింది. వాలీబాల్ బాలికల విభాగంలో బెలుగుప్ప సర్సాపురం జట్టు విన్నర్స్‌గా నిలువగా, విడపనకల్లు కేజీబీవీ జట్టు రన్నర్స్‌గా నిలిచింది. బాస్కెట్‌బాల్ పోటీల్లో బాలుర, బాలికల విభాగాల్లో ఉరవకొండ జట్లు విజేతలుగా నిలిచాయి.

విద్యార్థులతో కలిసి క్రీడా జ్యోతిని వెలిగిస్తున్న కలెక్టర్ ఓ.ఆనంద్

పులిని చూసి నక్క వాతలు..

వైసీపీ రిలే దీక్షలపై ఎమ్మెల్యే సెటైర్..



బాధితుల నుండి ఫిర్యాదును స్వీకరిస్తున్న ఎమ్మెల్యే దగ్గుబాటి

అనంతపురం క్రైమ్ ఆగస్ట్ 7 ప్రభాతవార్త

వైసీపీనేతల వ్యవహారతీరు పులినిచూసి నక్కవాతలు పెట్టుకున్నట్టుందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎద్దేవా చేశారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన 53వ ప్రజా దర్బాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలతో ఓపిగ్గామాట్లాడి అర్జీలుస్వీకరించారు. కొన్ని సమస్యలకు సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ పరిష్కారం చూపించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 52 ప్రజా దర్బార్ కార్యక్రమాల్లో 1,246 అర్జీలువస్తే...96మినహా అన్నింటికీపరిష్కారం చూపించామన్నారు. వైసీపీచేసిన పాపానికి టిడ్కోఇళ్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారికి కూడా తగిన పరిష్కారం చూపిస్తున్నామని తెలిపారు. అలాగే 6వేల మందికి ఇళ్ల నిర్మాణాలు చేస్తామని ఆలమూరు, కొడిమి, ఉప్పరపల్లి ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టారన్నారు. అయితే వాటిలో ఒక్కటి కూడా పూర్తి చేయకుండా డబ్బు కాజేశారని ఆరోపించారు. ఇప్పుడు ఆ లబ్ధిదారులు కొత్త ఇళ్ల నిర్మాణాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం లేదన్నారు. అక్రమాలపై ఆధారాలు చూపాలని మంత్రి నారా లోకేష్ సవాల్ విసిరితే.. ఒక్కరు కూడా ముందుకు రారన్నారు. పైగా రోజుకో కార్యక్రమం చేస్తూ ఇప్పటికే ఉద్యోగాలు సాధించిన వారిని అవమానిస్తున్నారన్నారు. ప్రస్తుతం వారు చేస్తున్న రిలే దీక్షల్లో కనీసం 10మంది నిరుద్యోగులు, విద్యార్థులను చూపించాలని సవాల్ విసరారు. అక్కడ ఉన్నదంతా రాజకీయ నిరుద్యోగులు, రేపు రాజకీయంగా పదవులు కావాలనుకునే వారు, రౌడీషీటర్లేనంటూ దగ్గుపాటి విమర్శలు చేశారు..

సమస్యలపై ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దు- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

పుట్టపర్తి టౌన్, ఆగస్టు 7, ప్రభాతవార్త

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించి, ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా ప్రతి అర్జీపై బాధ్యతాయుతంగా స్పందించాలని అధికారులకు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లెసింధూర రెడ్డి ఆదేశించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఎమ్మెల్యే అర్జీలను స్వీకరించారు. తాగునీరు, భూ సమస్యలు, పెన్షన్లు, రెవెన్యూ, విద్యుత్, రోడ్లు, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై ప్రజలు తమ వినతులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, జవాబుదారీతనంతో పని చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మా ఉద్యమాన్ని జనం పట్టించుకోకుంటే మీకెందుకంత ఉలికిపాటు

- డిఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరగకపోతే విచారణకు భయం ఎందుకు

- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత విమర్శ

రిలే దీక్షలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

అనంతపురం సిటీ, ఆగస్టు 7 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న రిలే నిరాహార దీక్షలను జనం పట్టించుకోవడం లేదని ఓ ఎమ్మెల్యే మాట్లాడుతున్నారని మా దీక్షలను జనం పట్టించు కోకుంటే మీకెందుకంత ఉలికిపాటు అని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. డిఎస్సీ అక్రమాలు, నిరుద్యోగ సమస్యలపై వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ జిల్లాఅధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం ఎదుట రెండోరోజు రిలేనిరాహార దీక్షలను నిర్వహించారు. రెండోరోజు పలు అనుబంధ సంఘాల నేతలతోపాటు పలు డివిజన్ల నాయకులు దీక్షల్లో కూర్చున్నారు. ఈసందర్భంగా దీక్షల్లోకూర్చున్నవారికి జిల్లాఅధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభింప జేశారు. ఈ సందర్భంగా దీక్షలను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమిప్రభుత్వం ఎన్నికలసమయంలో అనేకహామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. అందులో ప్రధానంగా నిరుద్యోగులకు ప్రతియేటా జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామని ఉద్యోగాలు ఇవ్వకుంటే నిరుద్యోగ భృతి ఇస్తామని, ఫీజు రీయెంబర్స్‌మెంట్ చెల్లిస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన తొలి డిఎస్సీలోనే పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడి నిరుద్యోగ యువతను వంచించారన్నారు. డిఎస్సీ అక్రమాలపై వైసిపి ఆధ్వర్యంలో దీక్షలను చేపడుతుంటే టిడిపి మూకలు దీక్షలపై దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. డిఎస్సీలో అక్రమాలు చోటు చేసుకోకుంటే సిబిఐ విచారణకు భయం ఎందుకని ఆయన ప్రశ్నించారు. కూటమి నేతలు ఎన్ని కుట్రలు చేసినా ఎన్ని బెదిరింపులకు పాల్పడినా వాటికి వైసిపి శ్రేణులు భయపడరని, ప్రజా స్వామ్య యుతంగానే డిఎస్సీ అక్రమాలు నిరుద్యోగ సమస్యలు ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడుతూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. దీక్షల్లో పాల్గొన్న వారికి సాయంత్రం నిమ్మరసం అందించి దీక్షలను విరమింప జేశారు. రిలే నిరాహార దీక్షల్లో వైసిపి ముఖ్య నేతలు అనుబంధ సంఘాల నేతలు పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం అందించి విరమింప జేస్తున్న జిల్లా అధ్యక్షులు అనంత

గ్రామీణ రహదారుల అభివృద్ధే తొలి ప్రాధాన్యం

- తారు రోడ్లు, సీసీ రహదారులతో గ్రామాల రూపురేఖలు మారుస్తాం: ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు - ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే - ముద్దినాయనపల్లిలో ఘన స్వాగతం

ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో పాల్గొని ప్రజలను కలుసుకుంటున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, ఆగస్టు 7 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ తారు రహదారులు, సీసీ రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఖిఇంటింటికి టీడీపీఖి కార్యక్రమంలో భాగంగా కళ్యాణదుర్గం మండలం ముద్దినాయనపల్లి గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ రహదారులు, మౌలిక సదుపాయాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో ఉన్నప్పటికీ గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని రహదారుల సమస్యలను తీసుకెళ్లినట్లు తెలిపారు. ముద్దినాయనపల్లి గ్రామంలో తారు రహదారి పనులను త్వరలోనే పూర్తి చేయడంతో పాటు సీసీ రహదారులు, తాగునీటి వసతి, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలికసదుపాయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే హామీఇచ్చారు. ప్రజల నుంచి అందిన ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమపథకాలను ప్రతిఅర్హులైన లబ్ధిదారుడికిచేరేలా పార్టీనాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల, గ్రామస్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, యువత, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

- జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే

కదిరి, ఆగస్టు 7 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌లు పేర్కొన్నారు. శుక్రవారం కదిరి ఆర్డిఓకార్యాలయంలో ఒకనెల ఒక నియోజకవర్గం -నాలుగు పర్యటనలు వ్యవస్తీకృత మొదటి పర్యటన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే, ఆర్డిఓలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ ప్రత్యేక షెడ్యూల్ ప్రకారం ప్రతిశుక్రవారం అధికారుల బృందం, నియోజకవర్గంలో పర్యటిస్తుందన్నారు. మొదటి వారం ప్రజల నుంచి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు స్వీకరిస్తారని, రెండు, మూడవ వారం స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పని చేస్తారన్నారు. నాల్గవవారం పరిష్కరించిన అర్జీ పత్రాలను అర్జీ దారులకు అందజేస్తార న్నారు. ఇప్పటికే ఈ కార్యక్రమం పుట్టపర్తి, ధర్మవరం నియోజకవర్గంలో విజయవంతం చేశామని, ఈ నెలంతా కదిరి నియోజకవర్గంలో సేవలు అందిస్తున్నామని జెసి తెలిపారు. ఈ అవకాశాన్ని కదిరి నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జెసి కోరారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లా యంత్రాంగం అంతాఒక నియోజకవర్గంకు కేటాయించబడి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించడమే కాకుండా పరిష్కారం అయిన వివరాలను తిరిగి దరఖాస్తు దారులకు అందజేసే వినూత్న కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. చిర కాలంగా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ, ఇతర సమస్యలను అధికారులే ప్రజల వద్దకువచ్చి స్వీకరించి పరిష్కరించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వఆదేశాలకు అనుగుణంగా ప్రజా సేవలో పాల్గొంటున్న జిల్లా అధికారులకు ఎమ్మెల్యే దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కళావతి, తహశీల్దారు రెడ్డి శేఖర్, వివిధ శాఖల అధికారులు, ప్రజలు, రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అడుగడుగున గండం..తప్పించిన అధికారులకు దండం..!

- కథనానికి స్పందించిన అధికారులకు స్థానికుల కృతజ్ఞతలు

యాడికి-బుగ్గ మధ్యలో వేగవంతంగా జరుగుతున్న రోడ్డు పనులు

యాడికి-బుగ్గ రహదారిపై 'వార్త' పత్రికలో ప్రచురితమైన కథనం

తాడిపత్రి, ఆగస్టు7, ప్రభాతవార్త:

యాడికి-బుగ్గ మధ్యన రోడ్డు మార్గంలో ప్రయాణించే చోదకులకు ప్రాణాపాయంగా మారిన రహదారి నిర్మాణ పనులకు అధికారులు శ్రీకారం చుట్టారు. ముంబై-మైపాడు రోడ్డు పనుల పేరుతో ప్రారంభమై మధ్యలో ఆగిపోయిన పనులను రోడ్లు, భవనాల శాఖ అధికారులు పున:ప్రారంభించడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. 'అడుగడుగున గండం..ఆ దారికో దండం' అనే శీర్షికన జులై 13న 'వార్త' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి యాడికి-బుగ్గ రహదారి పనులకు ఉపక్రమించారు. శరవేగంగా సాగుతున్న పనులతోనూ, ఇప్పటికే పూర్తికావస్తున్న రహదారి నిర్మాణంతోనూ జనం హర్షాతి రేకాలు వ్యక్తం చేస్తున్నారు. పది నెలలుగా ఆగిపోయిన పనులను తలచుకొని రోడ్డు నిర్మాణం అనుకోని కారణాల వలన ఆగిపోయిందని, ఇక ఇప్పట్లో జరగవేమోనని సంశయిస్తున్న జనానికి పున:ప్రారంభమైన నిర్మాణ పనులు ఆనందం కలిగిస్తున్నాయి. వర్షాకాలంలో తాము పడుతున్న ఇబ్బందులను గుర్తు చేసుకొని, ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న నివారణ చర్యలను తలచుకొని ఈ దారి గుండా నిత్యం ప్రయాణించే వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ దారిలో అడుగడుగున ఎదురయ్యే గండాలను తప్పించిన ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డికి, ఆర్అండ్‌బీ అధికారులకు, 'వార్త' దినపత్రికకు స్థానికులు ధన్యవాదాలు వ్యక్తం చేస్తున్నారు.

శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేక మహోత్సవం సందర్భంగా ఘన నివాళి

- తెలుగు భాషా సంస్కృతికి శ్రీకృష్ణదేవరాయలు చేసిన సేవలు అమోఘం

- తాడిపత్రి బలిజ సంఘం అధ్యక్షులు మాసూల్ ప్రసాద్

శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం వద్ద నివాళులు అ